సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
శనివారం 22 మార్చి 2025 : పేజీలు 8

# బాధిత కుటుంబాలకు భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

**-తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అనారోగ్యాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు భరోసాగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం రాజంపేట క్యాంప్ కార్యాలయం నందు డేరంగుల అరుణ బాధిత కుటుంబానికి 9,07,696 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా,వైద్యం అనేది చాలా ఖర్చుతో కూడుకున్న పని అని,ఒక కుటుంబంలో ఒక వ్యక్తి అనారోగ్య బారిన పడితే మొత్తం కుటుంబానికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని,అలాంటి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందించే సీఎం సహాయనిధి కుటుంబాన్ని నిలబెట్టే ఆయుధంగా పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. గతంలో మిగతా 2లో

# కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెస్తాం

**-కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవానికి పరితపిస్తున్న ఎస్.రెడ్డి సాహెబ్**

**- మదనపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అలుపెరుగని కృషి**

**- 2029లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపకల్పన**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించి భారతదేశంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అంటే అంతులేని అభిమానం.ఆ అభిమానమే ఎస్.రెడ్డి సాహెబ్ ను కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా తీర్చిదిద్దింది.స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం అటు కేంద్రంలోనూ,ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంది. ఇకపోతే అన్న మయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గంలో 2009లో మహమ్మద్ షాజహాన్ బాషా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు.అనంతరం 2014,2019 వైకాపాకు చెందిన అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా విజయం సాధించినా అభివృద్ధి అంతంత మాత్రమే.తరువాత పరిస్థితులు మారడం,వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకం రావడం తదితర పరిస్థితుల నేపథ్యంలో 2024 ఎన్నికలకు ముందు షాజహాన్ బాషా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.అప్పుడు మదనపల్లె నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మనుగడ ఇక కష్టమే అనుకున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను ఎస్.రెడ్డి సాహెబ్ తన భుజస్కంధాలపై వేసుకున్నారు.అప్పటినుండి మదనపల్లి నియోజకవర్గంలో మిగతా 2లో



# నెత్తురోడిన కడప- చెన్నై జాతీయ రహదారి



# టిప్పర్ కంటైనర్ ఢీ వ్యక్తి మృతి

**-భారీగా ట్రాఫిక్ జామ్**

**-నిరంతరం ప్రమాదాలకు అడ్డాగా ఎన్ హెచ్ 716**





2లో

# చిట్వేలి కస్తూరిబా పాఠశాలపై తీవ్రస్థాయిలో విమర్శలు

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఎంతోమంది నిరుపేద కుటుంబంలో పుట్టి రెగ్యులర్‌గా చదువుకునే అవకాశం లేక చదువు మానేసిన అనేకమంది పిల్లలు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ ఉంటే చిట్వేలు కస్తూరిబా పాఠశాలలోపనిచేసే కొంతమంది సిబ్బంది పనితీరు పిల్లలపట్ల కఠినంగా వ్యవహరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు విశ్వసనీ య సమాచారం ప్రకారం ఇటీవల కొద్ది రోజుల క్రితం జరిగిన సంఘటన అక్కడ చదివే బాలికల తల్లిదండ్రులను తీవ్ర భయాం దోళనలను గురిచేసిందిఇటీవల కస్తూర్బా పాఠశాలలో చదివే చెర్లోపల్లి గ్రామానికి చెందినఒక బాలికను అక్కడ పనిచేసే ఉపాధ్యాయురాలు తీవ్రంగా మందలించి కొట్టడంతో ఆబాలిక పాఠ శాలకు పోవడానికి కూడా వెనుకంచి వేస్తుంది అంటే ఆ ఉపాధ్యాయురాలు ఏ స్థాయిలో ఆ అమ్మాయిని వేధించిం దో అర్థమవుతుంది అక్కడ చదివే బాలికలు చదువు మానేసి ఇంటిదగ్గర ఆర్థికస్తోమతలేని పిల్లలు ఆ బాలికలకు తిరిగి విద్యను అంది అందించాలనే ఉద్దేశం అయినప్పటికీ కూడా ఇలాంటి వారి వల్ల కస్తూరిబా పాఠశాలలో పనితీరుపైనే విమర్శలు వస్తున్నాయి ఆ మిగతా 2లో



## బాధిత కుటుంబాలకు భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

(మొదటి పేజీ తరువాయి)ఎన్నడు లేని విధంగా సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు వేగవంతంగా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని, ఇప్పటికే అనేక బాధిత కుటుంబాలు సీఎం సహాయనిధి ద్వారా లబ్ధి పొంది తిరిగి ఆర్థిక ఇబ్బందులు లేకుండా జీవిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం సహాయనిధి పొందిన బాధితులు మాట్లాడుతూ వైద్యం కోసం అప్పులు చేసి మరి ఆర్థిక ఇబ్బందులు పడ్డామని తమకు చేయూతని అందించిన ప్రభుత్వానికి,తమకు సహకరించిన పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మునుపటి విద్యార్థులచే కంప్యూటర్ వితరణ



**రైల్వే కోడూరు మేజర్ రూరల్ మేజర్:** రైల్వే కోడూరు మండలంలోని విపిఆర్ కండ్రిక గ్రామం నందు ఉన్న జడ్పీ హైస్కూల్ కు డెస్క్ టాప్ కంప్యూటర్,ప్రింటర్,స్కానరు జిరాక్స్ మిషన్ లు ఇదే పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థులు పెద్ద మనసు చేసుకొని వితరణను ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.అపరాధిత,జయలక్ష్మమ్మ లు ఆనోంద్సాలతో మనసులోని విజ్ఞతను సంతోషాలతో వారు తెలిపారు. ఈ సందర్భంగా ఇదే పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థులైన డి. శ్రీకాంత్,సి. నవీన్ కుమార్, సి. మోహన్ కిషోర్, సి. శ్రీనివాసులు,సి. వెంకటరామరాజు,కె.చరణ్ రాజు,కె. జగపతి రాజు, ఆర్. ప్రకాష్ రాజు లు వీరందరూ కలిసి 55 వేల రూపాయలు విలువ చేసే సామాగ్రిని పాఠశాలకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు, వారికి అందజేసి గొప్ప మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## విశ్వం కళాశాలలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ బ్రోచర్ ఆవిష్కరణ

**- హాజరైన కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి**




**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలో గల విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు ఏప్రిల్ 11,12 తేదీల నందు ఐసీఈటిఎం –2025 మెగా ఇంటర్నెట్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ జరుపుటకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి.ఐసీఈటీఎం 2025 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్, ఇంజినీరింగ్, టెక్నాలజీ మరియు మేనేజ్మెంట్ అనే అంశాలపై జరుపబడును. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయంగా, అన్ని రాష్ట్రాల నుండి విద్యార్థులు,ఉపాధ్యాయులు,ప్రొఫెసర్స్ మరియు ఇండస్ట్రీ పర్సన్స్ హాజరయ్యి వారి యొక్క ఐడియాలను ఈ కాన్ఫరెన్స్ నందు తెలియజేయవచ్చును. వీరి పేపర్లను స్కోపస్ నందు పబ్లికేషన్ చేయించబడునని ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జి.ఎల్ మీన మరియు డాక్టర్ ఎం.అంజన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగపరచుకోవాలని కాలేజీ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని డీన్ పబ్లిక్ రిలేషన్స్ పూజారి అంజప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమం అందరికీ తెలియజేయడానికి కొరకు ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల డీన్స్ మరియు హెచ్వోడీలు పాల్గొని పోస్టర్లని రిలీజ్ చేశారు.

## తీవ్రస్థాయిలో విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)బాలికకు గత నాలుగు రోజుల నుంచి బాలిక తండ్రి హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ ఉన్నప్పటికీ ఆ అమ్మాయికి ఇంకా సరైన విధంగా ఆరోగ్యం కుదుటపడలేదంటేఏ స్థాయిలో పనిష్మెంట్ ఇచ్చారో అర్థమవుతుంది ఎవరైనా తప్పుచేస్తే సంబంధిత ఉపాధ్యా యులు ఆ ప్రిన్సిపల్‌కు కంప్లైంట్ చేయాలి లేకపోతే ఆ సంబంధిత పేరెంట్స్‌ని పిలిచి వారికి విషయం తెలియ జేయాలి అలా కాకుండా ఇలా భయభ్రాం తులను చేస్తే బాలికలు అక్కడ చేరడానికి సమస్యలు వస్తాయి తక్షణమే స్పందించి మండల జిల్లాస్థాయి ఉన్నతాధికారులు అక్క డ బాలికకు కఠిన మైన శిక్షలు విధించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాల్సిం దిగా బాలిక తండ్రి కోరుచున్నాడు.

## టిప్పర్, కంటైనర్ ఢీ వ్యక్తి మృతి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ బీ కడప చెన్నై జాతీయ రహదారి మరోసారి నెత్తురోడింది. శుక్రవారం అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం పుత్తనవారిపల్లి వద్ద శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టిప్పర్ కంటైనర్ ఎదురెదురుగా ఢీ కొన్న ఘటనలో టిప్పర్ డ్రైవర్ ఎస్ శివ (35) అక్కడికక్కడే మృతి చెందగా, కంటైనర్ డ్రైవర్ పాండురంగ సంగనల్ బీదర్ (40) పరిస్థితి విషమం ఉంది. కంటైనర్ ఇరుక్కుపోయిన డ్రైవర్ ను జెసిబి సహాయంతో బయటకు తీశారు. దీనితో రోడ్డు కిరువైపులా ట్రాఫిక్ స్తంభించింది. సంఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు ట్రాఫిక్ ను పునరుద్ధించారు. గాయపడిన క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం తిరుపతి తరలించడం జరిగింది.

**ప్రతినిత్యం ప్రమాదాలకు నిలయం,,,**

కడప చెన్నై జాతీయ రహదారి లో ప్రతినిత్యం ఏదో ఒకచోట ప్రమాదం సంభవిస్తూనే ఉంది. ఇందుకు ప్రధాన కారణం కడప చెన్నై జాతీయ రహదారి ఎప్పుడు రద్దీగా ఉండడం, అటు చెన్నైకి, ఇటు కలియుగ వైకంఠం తిరుపతికి, తిరుమలకు వేలాది వాహనాలు వెళు తుండడం, పేరుకు హైవే అయినా వన్ వే కంటే ఘోరంగా, ఆర్ అండ్ బి రోడ్ల కంటే అధ్వానంగా, ఆక్రమణలతో ఇరుకుగా మారి కడప చెన్నై జాతీయ రహదారి నిత్యం రోడ్డు ప్రమాదాలకు అడ్డాగా మారింది. ఇక్కడ ప్రమాదానికి కారణం రోడ్డుతో పాటు వాహనదారుల నిర్లక్ష్యము ఉందని, అతివేగం తో పాటు అవగాహన రాహిత్యం ప్రమాదాలకు కారణం అవుతున్నాయని, ఇంత రద్దీగా ఉన్న రహదారిని విస్తరించకపోవడం, కొత్త నేషనల్ హైవే వస్తుందని ఈ రహదారిని పట్టించుకోకపోవడంతో ప్రతినిత్యం ఎక్కడ ఒకచోట ప్రయాణికుల ప్రాణాలు పోతూ వారి కుటుంబంలో దుఃఖాన్ని మిగిలిస్తున్నాయి. కావున కడప చెన్నై జాతీయ రహదారులు ప్రయాణించే వాహనదారులు వేగాన్ని తగ్గించి అవగాహనతో రవాణా సాగిస్తే అంతిమంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చని, అలా కాదని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ప్రమాదకరమైన మలుపులు, భారీ రద్దీ, ఇరుకైన రోడ్లతో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని పలువురు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి కడప చెన్నై జాతీయ రహదారిలో మరొక ప్రాణం బలి అయి, ఇంకొక ప్రాణం కొన్న ఊపిరితో కొట్టుమిట్టాడుతుంది. మరి ఈ రహదారిలో రద్దీ తగ్గేదెప్పుడు, ప్రమాదాలకు అడ్డుకట్టపడేది ఎప్పుడో వేచి చూడాలి.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెస్తాం

(మొదటి పేజీ తరువాయి)పార్టీ బలోపేతానికి మదనపల్లి, రామసముద్రం, నిమ్మనపల్లి మండలాల్లో కమిటీలను ఏర్పాటు చేసి,పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించారు. అప్పటి ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.తులసి రెడ్డి,ఏపీ వ్యవహారాల ఇంఛార్జ్ సి.డి మయప్పన్,రాయలసీమ జిల్లాల ఇన్చార్జి జంగా గౌతమ్ మరియు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి ముఖ్య నేతలను ఆహ్వానించి 2023 అక్టోబర్ మాసంలో మదనపల్లి పట్టణం సీఎస్ఐ మిషన్ కాంపౌండ్ నందు రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని విజయవం తంగా నిర్వహించడంలో సఫలీకృతులయ్యారు. ఆ సమావేశంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ కాంగ్రెస్ పార్టీ గుర్తుగా హస్తం గుర్తును ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. అంతేకాకుండా వైకాపా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేశారు. ముస్లింలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్.ఆర్.సీ,సిఏఏ బిల్లులను ఆయన తీవ్రంగా వ్యతిరేకించడంతోపాటు,సమావేశాలను ఏర్పాటు చేసి ముస్లిం సమాజానికి అవగాహన కల్పించారు. 2024లో మదనపల్లె ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయించనప్పటికీ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ విధానాలే ఆయనను కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా ముద్రవేశాయి. ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు అప్పటి అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.అల్లా బకాష్,ఇతర పార్టీ ప్రముఖులతో కలిసి జిల్లావ్యాప్తంగా పార్టీ మనుగడను కాపాడిన ఘనత ఎస్.రెడ్డి సాహెబ్ కే దక్కుతుందనడంలో అతిశయోక్తి లేదు.

**కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం ఖాయం..!**

2029లో ఎన్నికల్లో అటు దేశంలో,ఇటు ఏపీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఎస్.రెడ్డి సాహెబ్ తెలిపారు. ముఖ్యంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో దేశ ప్రజలు విసిగిపోయార న్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం,దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడం,నిత్యావసర ధరలు అమాంతం పెంచడం,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచుతూపో వడం లాంటి అంశాలు సగటు ప్రజలను ఆలోచనలలో పడేశాయన్నారు. ముఖ్యంగా మతతత్వ రాజకీయాలను బిజెపి పెంచి పోషి స్తోందన్నారు. ముస్లిం వ్యతిరేక వక్ఫ్ చట్టసవరణ బిల్లులను ప్రవేశపెట్టి వారి మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని విమర్శించారు. భారతదేశం లౌకికవాద దేశమని,ఇక్కడ మత రాజకీయాలకు



చోటులేదన్నారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి,అన్నమయ్య అధ్యక్షులు గాజులు భాస్కర్ ఆదేశానుసారం నడుచుకొని మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నా మని ఆయన స్పష్టం చేశారు.

**రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడలన్నదే తన కోరిక**

దేశ రాజకీయాల్లోనూ ప్రభావితం చేస్తున్న వారిలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలన్నదే స్వర్గీయ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి కోరికే తన కోరిక అని ఎస్.రెడ్డి సాహెబ్ తెలిపారు. మాజీ ప్రధానులైన స్వర్గీయ ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ,డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీని నడిపిస్తున్న సోనియా గాంధీల తర్వాత అత్యంత సమర్థవంతమైన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. 2024 ఎన్నికలకు ముందు ఆయన కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడోయాత్రే ఇందుకు నిదర్శనమన్నారు. తద్వారా దేశ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వారితో మమేకమయ్యారన్నారు. దీంతో దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపగా 2024 ఎన్నికల్లో 240కిపైగా ఎంపి స్థానాలను కైవసం చేసుకుని త్రుటిలో అధికారం చేజారిపోవడం దురదృష్టకరమన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



# ఎర్రతివారిపల్లిలో పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి 32వ వర్ధంతి కార్యక్రమం

– హాజరైన మదనపల్లె వైకాపా సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహ్మద్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సదుం మండలం,ఎర్రతివారిపల్లి నందు శుక్రవారం మాజీమంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోదరుడు స్వర్గీయ పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి 32వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి,చిత్తూరు మాజీ ఎంపీ ఎన్.రెడ్డెప్ప,చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులుతో కలిసి మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ హాజరయ్యారు. ఇందులో భాగంగా పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్‌మాట్లాడుతూ ధైర్యసాహసాలకు, మంచితనానికి మారుపేరుగా నిలిచిన పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయి నప్పటికీ, ఆయన జ్ఞాపకాలు చిరస్థాయిగా ఉండిపోతాయన్నారు. ప్రజల సంక్షేమం,వారి శ్రేయస్సు కోసం పెద్దిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడు ముందుంటుందని కొనియాడారు. అనంతరం పెద్దిరెడ్డి తల్లి నుండి ఆశీర్వాదంతీసుకున్నారు. నిస్సార్‌అహ్మద్ వెంట చిప్పిలి మల్లికార్జున రెడ్డి,మాజీ కౌన్సిలర్‌ఈశ్వర్‌నాయక్,కొత్తపల్లి మహేష్ బాబు తదితరులు ఉన్నారు.

# అడవులే మనకు జీవనాధారం



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం దలవాయిపల్లి ప్రాథమికపాఠశాలలోనేడుప్రపంచఅటవీ దినోత్సవంసందర్భముగావిద్యార్థులుఉపాధ్యా యులు గ్రామములో ఉన్న పురాతన చెట్లను సందర్శించి...చెట్లప్రాముఖ్యతనుతెలుపుతు నినాదాలు చేస్తూ ర్యాలీ చేసి చెట్ల చుట్టూ మానవ హారంగానిలబడి..మొక్కలుపెంచి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతా మని ప్రతిజ్ఞ చేశారు. ఉపాధ్యాయుడు రమణ మాట్లాడుతూ మానవ మనుగడలో అడవుల (వృక్షముల) పాత్రఎంతోకీలకమైనది. "వృక్షో రక్షతి రక్షితః" అన్న నానుడి మనమంతా ఈ క్షణాన గుర్తు చేసుకోవాల్సినఅవసరంఎంతైనాఉంది ,నిజానికి మానవ జాతి విచక్షణ పూర్తిగా కోల్పోయి తన చుట్టూ ఉన్న చెట్లను నరుకుతూపోతే అనేక జీవరాశుల మనుగడకే ప్రమాదం అని మనమంతా గ్రహించాలి అని అన్నారు..

# దేవత డిజిటల్స్ మేనేజర్ సుబ్రహ్మణ్యం హఠాన్మరణం

– మందులు కొనుగోలు చేస్తూ కుప్పకూలిన వైనం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం దేవత డిజిటల్స్ మేనేజర్ సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు హఠాన్మరణం చెందాడు. దీంతో వీరి కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. వివరాల్లోకి వెళ్తే మదనపల్లె పట్టణం,మేదర వీధి (బ్యాంబు బజార్)కు చెందిన పాపయ్య కుమారుడు సుబ్రహ్మణ్యం (46) ఎన్నో ఏళ్లుగా మదనపల్లెలో ప్రసిద్ధిగాంచిన దేవత డిజిటల్ షోరూంలో మేనేజరుగా పనిచేస్తున్నాడు. శుక్రవారం యధావిధిగా విధుల్లో ఉన్న సుబ్రహ్మణ్యం ఛాతిలో కాస్త నొప్పిగా ఉండటంతో మందులు తీసుకునేందుకు స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లోని మురళి మెడికల్ స్టోరుకి వెళ్ళాడు. మందులు కొనుక్కుంటుం డగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. స్పందించిన స్థానికులు వెంటనే స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతను మృతి చెందినట్లు నిర్ధారిం చారు. దీంతో బ్యాంబు బజారులో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతో స్థితిలో పడిపోయింది. సుబ్ర హ్మణ్యం కు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మదనపల్లెలో ప్రసిద్ధి గాంచిన దేవత డిజిటల్స్ షోరూం నందు మేనేజరుగా ఉన్న సుబ్రహ్మణ్యం ఎంతోమందికి సుపరిచితుడు. ఇతను మృతిని ఎవరు ఊహించుకోలేకపోతున్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉండే సుబ్రహ్మణ్యం ఇక లేడు అన్న వార్తను పలువురిని కలచివేసింది. సుబ్బు మృతిపై దేవత డిజిటల్ అధినేత సతీష్ ,పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# తోలు బొమ్మలాట దినోత్సవం



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేటమండలందలవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం తోలు బొమ్మలాట దినోత్సవం సందర్భంగా. ఆనాడు ఎంతో వినోదాన్నిపంచి నేడు మరుగున పడిపోతున్న తోలు బొమ్మలాట ను గుర్తు చేసుకుంటూ పప్పెట్ షో ప్రదర్శించారు. కుందేలు తెలివి, బంగారు చేప అనే కథలను అడవి ,సముద్ర తీరం తెరలతో..కుందేలు, సింహం, ఏనుగు, జింక,చేపలాంటిపప్పెట్స్ తయారు చేసి..తెర వెనుక మాట్లాడుతూ పప్పెట్స్ కదిలిస్తూచేసిన ప్రదర్శన అందరిని అలరించింది.

# నేటి నుంచి ఫారం పాండు పనులను ప్రారంభించాలి

లక్ష్యం మేరకు ఫారం పాండ్లు, గోకులం షెడ్లు, సిసి రోడ్లలో వందశాతం ప్రగతి సాధించాలి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈ నెల 22న ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఫారం పాండు పనులను విస్తృతంగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడలోని సచివాలయం నుంచి ప్రపంచ జల దినోత్సవం, పల్లె పండుగ పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్లు, పంచాయ తీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి సంరక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా 22న శనివారం జిల్లా వ్యాప్తంగా ఫారం పాండు గ్రౌండింగ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. జిల్లాలో 11 వేల ఫారం పాండ్లు నిర్మించడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 7432 ఏర్పాటుచేసి 68 ప్రగతి సాధించారన్నారు. అదేవిధంగా పల్లె పండుగలో చేపట్టిన గోకులం షెడ్లు 1200 లక్ష్యానికి గాను 1112 నిర్మించి 92.67శాతం, సీసీ రోడ్లలో 177.76కిమీ లు లక్ష్యానికి 133.41 కిమీ లు నిర్మించి 75% ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. లక్ష్యం మేరకు తప్పనిసరిగా ప్రగతి సాధించాలన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడరాదని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డ్వామా పీడీ వెంకటరత్నం,పంచాయతీరాజ్ఎస్ఈ దయాకర్‌రెడ్డి,ఇన్చార్జిడిపిఓతదితరులు పాల్గొన్నారు.

**RAYACHOTY MUNICIPALITY**
'ap eprocurement Tender Notice'

Re.No.1533/E1/2024 Dt:21.03.25

| Sl.no | name of the Grant | No.of.works |
|---|---|---|
| 1 | General Funds for the year 2024-25 | 15 |

contact : Municipal Assistant Engineer, Rayachoty Municipality
Further details can be seen **www.apeprocurement.gov.in**

Bid document download start date & time : 21/03/2025 @10.00 Am
Bid document download end date & time : 07/04/2025 @4.00 PM
Bid submission closing date & time : 07/04/2025 @4.30 PM

**COMMISSIONER**
**RAYACHOTY MUNICIPALITY**




# 23న జిఆర్టి పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

– సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు చిన్ని పిలుపు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఈనెల 23వ తేదీన ఆదివారం సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చెన్నై శంకర్ నేత్రాలయ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చిన్ని తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారంఆయన మాట్లాడుతూ మదనపల్లి మరియు పరిసర మండలాల ప్రజలు దృష్టిలోపాలుఎదుర్కొంటున్నవారు,ఈఉచితకంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని,దృష్టి సమస్యలను అధిగమించాలని కోరారు. కంటిలో శుక్లం ఉన్న వారిని గుర్తించి,వారిని చెన్నైకి శంకర్ నేత్రాలయ బస్సులో తీసుకువెళ్లి ఐఓల్ ఆపరేషన్లు పూర్తి చేసిన అనంతరం,తిరిగి మదనపల్లి చేర్చడం జరుగుతుందని వివరించారు. బెంగుళూరు రోడ్డులో గల స్థానిక జిఆర్టి హైస్కూల్ లో ఉచితకంటిపరీక్ష శిబిరం జరుగుతుందని తెలిపారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా, ప్రతినెల4వ ఆదివారం కొనసాగుతున్న ఈ కంటి వైద్య శిబి రాల ద్వారా వేలాది మందిదృష్టిలోపాలుఎదుర్కొంటున్నవారికిచూపును తెప్పిం చడంజరిగిందని,కావునఈఅవకాశాన్నిమదనపల్లినియోజకవర్గంపరిసరమండలాల ప్రజలు సద్వినియోగంచేసుకోవాలనికోరారు. అలాగేరోగులకు ఉచి తంగామందు లు, కంటిఅద్దాలుఇవ్వడంజరుగుతుందన్నారు. మదనపల్లెజిఆర్టిహైస్కూల్‌లో ఆది వారంఉదయం9గంటలనుండిమధ్యాహ్నం1గంటవరకుజరిగేఉచితకంటి చికిత్స శిబిరాన్నిఅవసరమైనవారుసద్వినియోగంచేసుకోవాలనికోరారు. మరిన్ని వివరాలకుచిన్ని9440078976,9849173171నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఎన్నికల ప్రక్రియ బలోపేతానికి సూచనలు అందజేయాలి

– ఈఆర్వో, డిఈఓ స్థాయిలో పరిష్కారం గాని సమస్యలను ఈసీఐ దృష్టికి తీసుకెళ్లే అవకాశం – జిల్లాలో పటిష్టమైన ఓటరు జాబితాకు కృషి – కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయ డానికి చట్టానికి అనుగుణంగా సూచనలు, సలహాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాజకీయ పార్టీలను కోరారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ మరియు రాజ్యాంగం అమలులో రాజకీయ పార్టీలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఎన్నికల ప్రక్రియ గురించి ఈఆర్వో, డిఈఓల స్థాయిలో పరిష్కారం గాని ఏవైనా సమస్యలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం అన్ని జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి సూచనలు ఆహ్వానిస్తోంద న్నారు. భారత ఎన్నికల సంఘం సూచించిన ప్రజా ప్రాతినిధ్య చట్టం, ఓటర్ల నమోదు నియమాలు, ఎన్నికల నియమాల నిర్వహణ, సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, మాన్యువల్స్ మరియు హ్యాండ్ బుక్కులు అంశాలపై అన్ని జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల నుంచి ఏప్రిల్ 30 నాటికి సూచనలు సలహాలు అంద జేయాల్సి ఉందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరించి జిల్లాలో పటిష్టమైన ఓటరు జాబితా రూపొందిం చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను తప్పనిసరిగా నియమించు కోవాలన్నారు. అలాగే పోలింగ్ బూతు లెవెల్ మరియు గ్రామస్థాయిలలో సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను దృష్టికి తీసుకురావాలని కోరారు. వయో జనులు, యువత ఓటర్ల నమోదు శాతం పెరిగేందుకు కూడా రాజకీయ పార్టీలు కృషి చేయాలన్నారు. స్వేచ్ఛగా మరియు నిష్పాక్షికంగా ఎన్నికల నిర్వహించడానికి బలమైన మరియు పారదర్శక ఎన్నికల ప్రక్రియ ఏర్పాటు కోసం రాజకీయ పార్టీలన్నీ తమ వంతు సహకారం అందించాలన్నారు. జిల్లాలో ఎన్నికల పటిష్ట నిర్వహణకు సూచనలు సలహాలు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రెండు చోట్ల ఈవీఎంల ను పగలగొట్టేందుకు ప్రయత్నించారని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పటిష్ట చర్యలు తీసుకోవాలని, 1200 పైగా





ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను విభజించి నపుడు సదరు సమాచారాన్ని రాజకీయ పార్టీలకు అందించాలని కోరారు. అలాగే పోలింగ్ కేంద్ర భవనాల మార్పు, పోలింగ్ కేంద్రాలలో సమస్యల గుర్తింపు, బిఎల్ఏ లను మార్చుకునే అంశం తదితరాలను సమావేశంలో కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటన్నిటికీ కలెక్టర్ తగు సమాధా నాలు తెలిపారు. అనంతరం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. గోదాము లోని ఈవీఎంల బియు, సియు, వివి ప్యాట్ లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రెడ్డప్పరెడ్డి, తాసిల్దార్ నరసింహ కుమార్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రెండవ రోజు పోషణభీ" ,"పఢాయిభీ"ట్రైనింగ్ క్లాసులు

**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పోషణ బి పడాయిబి ట్రైనింగ్ క్లాసులు 2 రోజు కార్యక్రమం పుల్లంపేట మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు అందరికి శిక్షణకార్యక్రమం జరిగింది.శుక్రవారం అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు ప్రాజెక్టు పుల్లంపేట మండలం లోని పోషణ భీ పఢాయి భీ శిక్షణా తరగతులు .21 నుండి 23 వరకు పుల్లంపేట మండలం లోని అనంతంపల్లె హై స్కూల్ నందు 2వ రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ.సౌభాగ్యమ్మ, అసిస్టెంట్ సిడిపిఓ సరళాదేవి ఆధ్వర్యంలో .ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా నవచేతన , ఆదార్శిల లో భాగంగా సూక్ష్మ , స్థూల పోషకాలగురించి,తల్లిపాలగురించి, హెచ్ఎంఏఎం పిల్లల ను ఎలా గుర్తించాలి పోషకాహారంలో 1000 డేస్ . కేర్ గురించి సూపర్వైజర్స్ మణెమ్మ, .నిర్మ లాదేవి , జయలక్షుమ్మ,రత్నమ్మ , ట్రైనింగ్ క్లాసు లు చెప్పడం జరిగింది . టి వేణుగోపాల్ పిల్లలలో నైపుణ్యం, అభివృద్ధి చెందడానికి కథలను ఎన్నో భాగాలు చెప్పవచ్చు.అని పప్పెట్స్.ద్వారా టిఎల్ఎం మేటేరియల్. ఏ విధంగా తయారు చేయాలి అని చేసి చూపించడం జరిగింది.

## పోటా పోటీగా బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్లు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం మార్చి నెలలో జరిగే బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 29న జరగబోయే రాయచోటి బార్ అసోసి యేషన్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గురు, శుక్ర వారాలలో పోటాపోటీగా నామి నేషన్లు దాఖలు చేశారు. రాయచోటి బార్ అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షులుగా ఉన్న ఎన్ ప్రభాకర్ రెడ్డి మరొకసారి ఎన్నికల్లో అధ్యక్షులుగా పోటీ చేయడానికి శుక్రవారం తన మద్దతుదారులైన న్యాయవాదులతో కలిసి వచ్చి ఎన్నికల అధికారి రాజ్ కుమార్ రాజు ఎదుట నామినేషన్ దాఖలు చేశారు. ఆయన ప్యానెల్ లోనే ప్రధాన కార్యదర్శిగా పోటీ చేయ డానికి పి రెడ్డి భాషా , స్పోర్ట్స్ కార్యదర్శిగా పోటీ చేయడానికి వి. సిద్దయ్య లు కూడా శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్. ప్రభాకర్ రెడ్డికి పోటీగా వై రమేష్ రెడ్డి అధ్యక్షుడు గాను ప్రధాన కార్య దర్శిగా పోటీ చేస్తున్న పి రెడ్డి భాషాకు పోటీగాపిశ్రీనివాసులుగురువారం నామినేషన్ దాఖలు చేసి ఉన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ తాత్కాలిక అధ్యక్షులుగా కొన సాగుతున్న ఎన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పాత కోర్టు స్థానంలోనే నూతన కోర్టు భవనాలను నిర్మించాలని ఒక ప్రధాన మైన అజెండాతో బార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామనికోర్టునూతనభవనాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయడానికి పనిచేస్తామని ఆయన అన్నారు. ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా వచ్చిన వారిలో భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు టీ.ఈశ్వర్ ఐ ఏ ఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆనందకుమార్ సీనియర్ న్యాయవాదులు రఘురామిరెడ్డి దేవేందర్ రెడ్డి, చిన్నయ్య, ధనుంజయ్ కుమార్ రెడ్డప్ప రెడ్డి పి రెడ్డయ్య డి నాగ ముని ఖాదర్ బాషా రామ్మోహన్ రెడ్డిహుమయున్భాష టీవీ రమణ కే వరలక్ష్మి ఎం రవిశంకర్, నిరంజన్ ఆదిరెడ్డి నాయక్ ఆర్డిఆనంద్,రామచంద్రయ్యఎం శివకుమార్, జగదీష్ ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి లోని నేతాజీ సర్కిల్ దగ్గర గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణను శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆ శాఖ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల అధికారులకు తమ సూచనలు చేశారు. ఈ తనిఖీ లో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అడవులను రక్షించడం ప్రతి పౌరుని బాధ్యత

– ప్రకృతిని ప్రేమించి చెట్లను నాటుదాం – విద్యార్థులకు పోటీలు బహుమతులు ప్రధానం – ట్రైనీ ఐ.ఎఫ్.ఎస్.అధికారి శ్రీకాంత్



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట సాయి భారతి పాఠశాలలో స్థానిక అటవీ అధికారులు అడవుల సంరక్షణపైవాటిప్రయోజనాలపైఅవగాహన కల్పించేందుకు శుక్రవారం విద్యార్థులతో సమావేశమై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైనీ ఐఎఫ్ఎస్ అధికారి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సమావేశంలో అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ అడవులను సంరక్షించడం ప్రతి పౌరుని బాధ్యతని పర్యావరణాలు పచ్చగా ఉండాలంటే విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలని అడవుల వల్ల ప్రజా జీవనం ముడిపడి ఉందన్నారు. ప్రస్తుతము అడవులు అంతరించిపోతున్నా యని అడవులు లేకపోతే వర్షాలు పడడం కష్టం అవుతుందని ప్రాణవాయువు కొరత, ఏర్పడుతుందని పంటలు పండడం కష్టతరమవుతుందని వీటినన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచి అడవులను రక్షించాల్సిన బాధ్యత తమ పైన ఉందన్నారు. చెట్లు వాతావరణ సమతుల్యతను పెంచడమే కాకుండా మట్టి సారవంతాన్ని, ప్రజా జీవనశైలికి పుష్కలంగా పంటలు పండుటకు వర్షా భావ పరిస్థితులు ఏర్పడుటకు మనిషి బతికేందుకు ఆక్సిజన్ పుష్కలంగా వచ్చేందుకు చెట్లు సహాయపడతాయన్నారు. అనేక ప్రాణాధార అవకాశాలు కల్పిస్తాయన్నారు. అడవులు విచ్ఛిన్నం అవుతున్న పరిస్థితులలో రక్షణ కవచంల ప్రతి ఒక్కరూ నిలబడేందుకు సన్నద్ధం కావాలని అడవుల యొక్క ప్రాధాన్యత రక్షణకై అవగా హన కలిగి ఉండాలన్నారు. అడవులను రక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. విద్యార్థులు అటవీరంగంపై మక్కువ కలిగి ఉండే విధంగా ఆయన ప్రసంగించడం జరిగింది. అనంతరం1. అడవులను వన్యప్రాణులను ఎందుకు రక్షించాలి. 2. ప్రకృతిని రక్షించడంలో విద్యార్థుల పాత్ర. 3. అరణ్య విచ్ఛిన్నం భూమి మీద ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.. 4. మనిషి ప్రకృతి మధ్య సంబంధం ఏమిటి. 5. నేను ఇష్టపడే అడవి జంతువు. అనే అంశాలపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన ,వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమానాలు, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ప్రకృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి భావితరాలకు అందించాలని విద్యార్థులను కోరడం జరిగింది. ప్రకృతిని కాపాడుదాం– చెట్లని పెంపొందిద్దాం అనే నినాదంతో విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప అటవీ క్షేత్రాధికారి నాగు బాబు, ఎఫ్ ఎస్ ఓ బ్రహ్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలురామతులసి,ఉపాధ్యాయుడు సుబ్బరామయ్య,తదితరఉపాధ్యాయులు,అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



# చిన్నమొత్తాల పొదుపుకు చక్కని వేదిక కపిలేశ్వర్ చిట్స్

– చందాదారుల అభ్యున్నతే మా సంస్థ లక్ష్యం – మేనేజింగ్ డైరెక్టర్ సి.కే.నాయుడు స్పష్టం





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** చందాదారుల ఆర్థికాభివృద్ధే కపిలేశ్వర్ చిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లక్ష్యమని మేనేజింగ్ డైరెక్టర్ సి.కే.నాయుడు స్పష్టం చేశారు.ఇందులో భాగంగా శుక్రవారం కపిలేశ్వర్ చిట్ ఫండ్స్ నందు కొత్తగ్రూపుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జ్ఞాన కామకోటి ప్రసాద్ రావు,తెట్టు శ్రీనివాసులు,రామ్మోహన్,సూర్య ఆసుపత్రి నిర్వాహకులకు జాన్,శశి కుమార్ తదితరులు హాజరై పూజకార్యక్రమంలో ఎం.డి సీకే నాయుడు,బ్రాంచ్ మేనేజర్ (ఇంచార్జి) నరసింహులు ,ఏజెంట్లతోపాటు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సికే నాయుడు మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా చందాదారులకు నమ్మకమైన సేవలందించామని,ఇందుకు సహకరించిన ఏజెంట్లు, చందా దారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.కొన్ని అనివార్య కారణాల గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి కొత్తగ్రూపులు ఏర్పాటుచేయలేదని,తిరిగి కొత్తగ్రూపుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు.ప్రొద్దుటూరు ముఖ్యకేంద్రంగా రాయలసీమ జిల్లాల్లో మొత్తం నాలుగు బ్రాంచులు కలిగి చందాదారులకు విశేషమైనసేవలుఅందిస్తున్నసంస్థకపిలేశ్వర్‌చిట్ ఫండ్స్ అన్నారు. ప్రొద్దుటూరు,తిరుపతి చిత్తూరు,మదనపల్లి కేంద్రాలలో తమ సంస్థ సేవలు అందిస్తోందన్నారు.ముఖ్యంగా ప్రొద్దుటూరులో 68.50 కోట్ల వ్యాపారాన్ని సాధించిన ఏకైక సంస్థ అని కొనియాడారు.తమ సంస్థలో చిన్న మొత్తంలో పొదుపు చేస్తే,పెద్ద మొత్తంలో అవసరాలను తీరుస్తుందన్నారు.చిట్ ఎత్తిన ఒక నెలలోపే మొత్తం నగదును అందించడం మా సంస్థ ప్రత్యేకత అన్నారు. మున్ముందు చందాదారులకు నాణ్యమైన సేవలు అందించి,వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ సంకల్పమన్నారు.ఏజెంట్లు సంస్థ అభివృద్ధికి దోహదపడాలని సూచించారు.మరిన్ని వివరాలకు మదనపల్లె కపిలేశ్వర్ చిట్స్ బ్రాంచ్ మేనేజర్ (ఇంచార్జ్) నరసింహులు మొబైల్ నెంబర్ 7013669327 ను సంప్రదించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఏజెంట్లు రాజగోపాల్ రెడ్డి,శ్రీనివాసులు,వెంకట్,సుబ్రమణ్యం,కుమార్,రమేష్ మరియు కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి ఘనసన్మానం

– శాలువాలతో సత్కరించిన సీఐ



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాం తాలకు వెళ్తున్న పోలీస్ సిబ్బందిని సిఐ జీవన్ గంగానాథ్ బాబు ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బి.కొత్తకోట యు/జి స్టేషన్ నుంచి ఒకేసారి 12 మంది బదిలీ కావడం బాధాకరమ న్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు స్థానచలనం సాధారణ మేన్నారు. బదిలీపై వెళ్తున్న సిబ్బంది విధులు పట్ల ఎంతో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు.వారు ప్రస్తుతం వెళుతున్న స్టేషన్లలో ఇదే తరహాలో పనిచేసి ప్రజల ప్రశంసలు అందుకోవాలని సూచిం చారు. కొత్త సిబ్బంది వచ్చేంత వరకు పోలీస్ స్టేషనులో ప్రస్తుతం ఉన్న వారితోనే విధులు నిర్వహించాలన్నారు.అనంతరం బదిలీపై వెళ్తున్న సిబ్బంది మాట్లాడుతూ ఇక్కడి నుంచి బదిలీకావడంసొంతఇళ్లు వదిలి వెళుతున్నట్లు ఉందన్నారు. బి.కొత్తకోట ప్రజలు చూపిన ప్రేమాభిమానాలుగుర్తుపెట్టుకుంటా మన్నారు. బదిలీపై వెళ్తున్న వారిలో ఇద్దరు ఏఎస్ఐలు బొజ్జ నాయక్,నరసింహులు నాయక్, హెడ్ కానిస్టేబుల్స్ రెడ్డప్ప నాయక్, నాగరాజ్ గౌడ్,రవీందర్‌నాయక్,కానిస్టేబుల్ నాగేంద్ర, మారుతిప్రసాద్,వెంకటరమణ ,శేఖ ర్,లక్ష్మీ నారాయణలు,జబిఉల్లా,సురేంద్ర ఉన్నారు.



బదిలీపై వెళ్తున్న సిబ్బందిని సన్మానం చేసి సత్కరిస్తున్న సిఐ జీవన్ గంగానాథ్

# అన్నమాచార్య యూనివర్సిటీలో టెక్‌ఫెస్ట్ 2025 కరపత్రం ఆవిష్కరణ



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్:** అన్నమాచార్య యూనివర్సిటీలో టెక్‌ఫెస్ట్ 2025 కరపత్రాన్ని ఈ రోజు (మార్చ్ 21, 2025) వైస్ చాన్సలర్‌డా.ఈ.సాయిబాబా రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్.ఎం.వి. నారాయణ, ప్రిన్సిపాల్, డా. ఎన్. మల్లికార్జున రావు, రిజిస్ట్రార్, అన్నమాచార్య యూనివర్సిటీ, కన్వీనర్ డా. ఎం. సుబ్బారావు, డీన్–స్టూడెంట్ అఫైర్స్ గార్లు, అన్ని శాఖల డీన్‌లు, హెచ్‌ఓడీలుపాల్గొన్నారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ, టెక్‌ఫెస్ట్ 2025ఈ సంవత్సరం ఏప్రిల్ 9,10 తేదీల్లో ఘనంగా నిర్వహించబడనున్నట్లుతెలియజేశారు. ఈ టెక్‌ఫెస్ట్ విద్యార్థుల సాంకేతిక విజ్ఞానాన్ని, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే వేదికగా నిలు స్తుందని వి సి డా. ఈ.సాయిబాబా రెడ్డి అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బృందచేతన, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యంగా పలు పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ప్రధానంగా పేపర్ ప్రెజెంటేషన్, మోడల్ ఎక్స్పో, పోస్టర్ ప్రెజెంటేషన్, టెక్నికల్ క్విజ్, షార్ట్ ఫిల్మ్ మేకింగ్, ట్రెజర్ హంట్, కోడింగ్ పోటీ, బిజినెస్ క్విజ్,సైన్స్ఎక్స్పోవంటికార్యక్రమాలుఈటెక్‌ఫెస్ట్‌లోభాగంగా ఉంటాయని నిర్వాహకులు వివరించారు. సాంకేతిక నోనటెక్నికల్ ఈవెంట్స్ ద్వారావిద్యార్థులుతమప్రతిభనుఅభివృద్ధిచేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల విద్యార్థులు ఈ టెక్‌ఫెస్ట్‌లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులు, నిర్వాహకులు పిలుపునిచ్చారు




# ఇంటర్ కాలేజ్ నేషనల్ టెక్నికల్ పోటీలలో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

– అభినందించిన కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగా రెడ్డి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోఈసీఈచదువుతున్న విద్యార్థులువివిధ ఇంటర్ కాలేజ్ నేషనల్ టెక్నికల్ పోటీలలోపాల్గొనిప్రతిభచాటారు. విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి వివిధ రంగాలలో బహుమ తులు సాధించారు.ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు టెక్నికల్ పోటీలలో రాణించి, బహుమతులు కైవసం చేసుకోవడం గర్వకా రణమన్నారు. వారినిప్రశంసిస్తూభవిష్యత్తులోఇలాంటి విజయాలుమరెన్నోసాధించాలనిఆకాంక్షిం చారు. అదేవిధంగాప్రిన్సిపాల్‌డాక్టర్ కె.సతీష్ బాబు, ఈసీఈహెచ్.ఓ.డిడాక్టర్ కె.వి.వరప్ర సాద్ అధ్యాపకులువిద్యార్థులను ప్రశంసించారు.



# విద్యా,పరిశోధన రంగాల్లో విశ్వం ఎంబీఏ విద్యార్థుల ప్రతిభ



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విద్యా,పరిశోధన రంగాల్లో తమ ప్రతిభను నిరూపించుకుంటూ విజయపథంలో ముందుకెళ్తున్నారని తాజాగా శ్రీసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నిర్వహించిన సాయి సమన్వయ 2025 నేషనల్ లెవెల్ మానేజ్మెంట్ మీట్‌లో ఎంబీఏ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు కైవసం చేసుకున్నారని,ఈ పోటీల్లో శివసాయి రామకృష్ణ బిజినెస్ క్విజ్ , పేపర్ ప్రెసెంటేషనులో తమ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి రెండవ బహుమతి గెలుచుకున్నారన,వీరి విజయం కళాశాలకు గర్వకారణమన్నారు.విద్యార్థులలోతైన అవగాహన,ఆలోచన విధానం,పరిశోధన దృక్పథం,ప్రాక్టికల్ అప్లికేషన్ స్కిల్స్ వారికి ఈ గౌరవాన్ని అందించాయని కళాశాల ప్రిన్సిపాల్ డా డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ ఘన విజయాన్ని పురస్కరించుకొని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా డి.రమణా రెడ్డి, ఎంబీఏహెచ్.ఓ.డి జి.ఎల్.మీనాజ్ అధ్యాపకులు విజేతలని అభినందించారు.

# ప్రాంగణ నియామకాల్లో 100% ఎంపిక

### కలికిరి పాలిటెక్నిక్ కళాశాలలో

**కలికిరి మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో శుక్రవారం ఉద్యోగ ప్రాంగణ నియామకంలో 100% ఎంపిక జరిగిందని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వై సోమశేఖర్ ప్రధాన చార్యులు కలికిరి వారు హాజరయ్యారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కలికిరి ప్రధాన ఆచార్యులు డాక్టర్ ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 2009లో ప్రారంభం అయ్యిందని, మునుపెన్నడూ లేని విధంగా ఈ విద్యా సంవత్సరం విద్యను అభ్యర్థిస్తున్న విద్యార్థులు తమ ప్రతిభను చాటి 100% ప్రాంగణ నియమాకాల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేశారు.ముఖ్య అతిథి సోమశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీల్స్ ఇండియా లిమిటెడ్ గుమ్మిడిపూండి తమిళనాడువారిచే సంవత్సరానికి 2.4 లక్షల రూపాయల ప్యాకేజీ తో 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ట్రాన్స్కో ఇంటర్ కనెక్షన్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు వారిచే సంవత్సరానికి 2.2 లక్షల రూపాయల ప్యాకేజీ తో 21 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. టీవీఎస్ ఇండియాన్ చెన్నై వారిచే సంవత్సరానికి 1.8 లక్షల రూపాయల ప్యాకేజీ తో పదిమంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఏ ఈ డి ఏ ఏ ఎక్విప్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బి కొత్తకోట మదనపల్లె వారిచే సంవత్సరానికి 1.8 లక్షల రూపాయల ప్యాకేజీ తో 2 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. లియాన్ ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పుత్తూరు వారిచే సంవత్సరానికి 1.8 లక్షల రూపాయల ప్యాకేజీ తో 13 మంది ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సీఈ విభాగాధిపతి ఎం శివరామకృష్ణ, ఈ ఈఈ విభాగాధిపతి బి సాంబశివారెడ్డి, జనరల్ సెక్షన్ విభాగాధిపతి పి రఘు, పరిపాలన అధికారి ఎస్ కళ్యాణి, కళాశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.












# ముగిసిన సాకే పెద్దనరసింహులు మెమోరియల్ క్రికెట్ టోర్నీ

### - విజేతగా ఆవిర్భవించిన గంగన్నగారిపల్లె బ్లూవింగ్స్ జట్టు




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** సాకే పెద్దనరసింహులు జ్ఞాపకార్థం కుమారులు సాకే శివ కుమార్,సాకే నరేష్ మరియు కుటుంబ సభ్యులు ఆవుల గోపి,బి.ప్రసాద్,యు.నాగరాజ ఆధ్వర్యంలో బసినికొండ పంచాయతీ,గంగన్నగారిపల్లిలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ శుక్రవారం హోరాహోరీగా ముగిసింది.గంగన్నగారి పల్లి బ్లూవింగ్స్ జట్టు,దిగువపల్లి జట్లు ఫైనల్ మ్యాచ్ నందు నువ్వా నేనా అన్నట్లు తలపడ్డాయి.ఇందులో గంగన్నగారిపల్లి బ్లూవింగ్స్ జట్టు దిగువపల్లె జట్టుపై విజయం సాధించి విజేతగా ఆవిర్భవించింది.మ్యాన్ ఆఫ ద సిరీస్,బెస్ట్ బౌలర్ ఆఫ ద టోర్నీ అవార్డులను విరాట్,బెస్ట్ బ్యాట్స్ మెన్ అవార్డును నాగేంద్ర దక్కించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు,గంపల గంగరాజు,మేకల విజయమోహన్, ఎంపిటిసి కత్తిరాజులు,బసినికొండ -2 పంచాయతీ సర్పంచి లక్ష్మీదేవి గంగాధర్లు హాజరయ్యారు. అతిథుల చేతుల మీదుగా విజేతగా నిలిచిన గంగన్నగారి పల్లి బ్లూవింగ్స్ జట్టుకు రూ. 15,116,రన్నర్స్‌గా నిలిచిన దిగుపల్లి జట్టుకు రూ.10,116 నగదు బహుమతితోపాటు ట్రోఫీలు, క్రీడాకారులకు మెమెంటోలను అందజేశారు.ఈ సందర్భంగా పొదల నరసింహులు మాట్లాడుతూ సాకే పెద్ద నరసింహులు జ్ఞాపకార్థం వారి కుమారులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయ మన్నారు. ముమ్మందు వారి కుటుంబం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం సాకే శివకుమార్,సాకే నరేష్ మాట్లాడుతూ మాతండ్రి రెండు సంవత్సరాల క్రితం చనిపోయారని,ఆయన జ్ఞాపకార్థం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా ఈ టోర్నమెంట్ దిగ్విజయంగా మగియడానికి సహకరించిన క్రీడాకారులు, అంపైర్లు అతిథులు,గంగన్నగారిపల్లి గ్రామస్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# దిక్కు తోచని స్థితిలో ఐపీ పెట్టినా వేధింపులు ఆగలేదు...




### కోడూరు పట్టణములో వెలసిన పోస్టర్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని లక్ష్మీ ప్యారడైజ్ సమీపంలో ఉన్న పాత ఇనుప సామాన్ల అంగడి యజమాని తాటిగుట్ల మోహన్ రాజు కొన్ని సంవత్సరాలుగా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. అయితే అనివార్య కారణాలవల్ల కరోనా సమయంలో అప్పులు ఎక్కువ అవ్వడంతో అప్పులు తీసుకున్న వారికి అసలుకు మించి వడ్డీ కట్టినా అప్పు ఇచ్చిన యజమానులు పీకనొక్కడంతో తట్టుకోలేక ఐపీ పెట్టిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో లక్ష్మీ పేరడైజ్ సమీపంలో ఉన్న పాత ఇనుప సామాన్ల అంగడి వద్ద శుక్రవారం ఉదయం యజమాని తాటిగుట్ల మోహన్ రాజు ఐపీ పెట్టినా నన్ను వేధిస్తున్నారని విలేకరుల సమక్షంలో విలపించారు. దిక్కు తోచని స్థితిలో భారీ పోస్టర్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఆ బాధలను భరించ లేకుండా అని అదేవిధంగా హింసించడం మొదలు పెట్టడంతో దిక్కు తోచక ఈ పోస్టర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ పనిచేస్తున్న వర్కర్లు తెలిపారు. అయితే యజమాని అప్పుల వాళ్ళ దెబ్బకు తట్టుకోలేక హుటాహుటిన ఎక్కడికి ఎక్కడికి వెళ్లాడో తెలియదని షాపులోని వర్కర్లు విలేకరులకు మోహన్ రాజు మనస్థాపం చెంది ఏదైనా అఘాయిత్యానికి పాల్పడితే అందుకు అప్పుల యజమానులే కారణమని వర్కర్లు విలేకరుల వద్ద వాపోయారు.

# కలెక్టర్ కార్యాలయంలో బాంబు బెదిరింపు మాక్ డ్రిల్






**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, కలెక్టర్ కార్యాలయంలో బాంబు బెదిరింపు వస్తే ఎలా స్పందించాలనే దానిపై పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. బాంబు బెదిరింపు వచ్చినప్పుడు ఎలా ఎదుర్కోవాలి, అనే విషయంపై శుక్రవారం నాడు రాయచోటి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. హుటాహుటిన జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న పోలీసులు ఉద్యోగులను బయటకు పంపి కార్యాలయంలో అణువణువు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ మాక్ డ్రిల్ యొక్క ఉద్దేశ్యం ఉద్యోగులను అప్రమత్తం చేయడం మరియు అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో శిక్షణ ఇవ్వడం ఇటువంటి మాక్ డ్రిల్ భద్రతా సిబ్బందికి మరియు ఉద్యోగులకు అత్యవసర పరిస్థితుల్లో ఎలా పనిచేయాలో తెలుసుకోవడానికి సహాయపడతాయని, కలెక్టరేట్ కార్యాలయంలో బాంబు బెదిరింపు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఎక్కడైనా ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు పోలీసుల సూచనలకు ప్రజలు సహకరించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పట్టణ సీఐ చలపతి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వి.జె. రామకృష్ణ, సీఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబు స్క్వాడ్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి

**- మిట్స్ కళాశాలలో ఘనంగా మేధోసంపత్తి యాత్ర ప్రారంభం - హాజరైన ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జె.ఎ.చౌదరి,కరస్పాండెంట్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి**




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మేధోసంపత్తి (ఐపీ) యాత్ర కార్యక్రమాన్ని శుక్రవారం ముఖ్య అతిథులు మరియు డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,కరస్పాండెంట్, ఎన్.ద్వారకానాథ్ అధ్యక్షుడు,ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ, ప్రొఫెసర్ సి.యువరాజ్ ప్రిన్సిపాల్ జె.ఎ.చౌదరి, ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అండ్ ఛైర్మన్ జ్యోతి ప్రజ్వ ళనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథి జె.ఎ.చౌదరి మాట్లాడుతూ ఇంటెలెక్టుల్ ప్రాపర్టీ రైట్స్ యొక్క విలువ మరియు అవసరం ఎంతైనా ఉందని,ప్రతి ఒక్కరు వీటిపై అవగాహన పెంచుకోవాలని ఆయన అన్నారు.ప్రతి టెక్నాలజీ కి కమ్యూనికేషన్ చాలా అవసరమని, కనెక్ట్, కొల్లాబరేషన్, సెలెబ్రేషన్ మెంటరింగ్, డబ్బు,మార్కెట్ యాక్సిస్ అవసరమని తెలియజేశారు.విద్యార్థులు ఉద్యోగావకాశాల కోసం కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేయాలని,అందుకు కావాల్సిన అన్ని సౌకర్యాలు మిట్స్ కళాశాల కల్పిపిస్తోందని చెప్పారు.న్యూ ఎఐ వెంచర్ స్టూడియో స్థాపనకు ఒప్పందం కళాశాలతో చేసుకున్నారు.ఎంఎస్ఎంఇ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కెవిఎస్ రెడ్డి మాట్లాడుతూ మేధో సంపత్తి యాత్ర మొదట ఈకళాశాలలో ప్రారంభించామని విద్యార్థులు పారిశ్రామిక వ్యక్తులుగా అభివృద్ధి చెందడానికి కావాల్సిన అన్ని సహకారాలు అందిస్తామని, ఈ అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్ విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ ఇన్నోవేటివ్ ఐడియాలను, టెక్నాలజీలకు,పేటెంట్లను మరియు కాపీ రైట్స్ ద్వారా భద్రత కల్పించాలని,తద్వారా ప్రధాని నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వికసిత్ భారత్ ఆశయాలను సాధించవచ్చని, భారత దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చేయవచ్చునన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ కళాశాల సాధించిన విజయాలతోపాటు కళాశాలకు ఇప్పటివరకు 100కుపైగా పరిశ్రమలతో చేసుకున్న ఒప్పందాలను మరియు ఐడియా లాబ్స్ సాధించిన ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్స్ ను తెలియజేశారు.తమ కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు నూతన పరిశోధనలు చేసి వాటికి పేటెంట్స్ సాధించారని తెలియజేసారు.ఈ కార్యక్రమానికి మొదటి రోజు 500 లకుపైగా వివిధ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, పారిశ్రామిక వేత్తలు,పరిశోధకులు వారి యొక్క ఉత్పత్తులను,ఆవిష్కరణలను ప్రదర్శన చేశారు.పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ప్రదర్శనలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు,కురబలకోట మండల మాస్ సీఈఓ నేత్రావతి తదితరులు పాల్గొన్నారు.



# మాకు న్యాయం చేయండి

**నవీన్ మృతదేహంతో రోడ్డుపై ధర్నా - జయ చంద్రారెడ్డి హామీతో శాంతించిన జన సందోహం**



**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె లోని పుడమి కిసాన్ మార్ట్ లో అకౌంటెంట్గా పని చేస్తున్న నవీన్ కుమార్ పై ఆ సంస్థ సిబ్బంది 23 లక్షలు తప్పుడు లెక్కలు చూపి ఆపాదించడంతో ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తెలిసిన విషయమే. శుక్రవారం పోస్టుమార్టం అనంతరం మదనపల్లి నుండి నవీన్ మృతదేహాన్ని తంబళ్లపల్లెకు తరలించగా అప్పటికే పుడమి కిసాన్ మార్ట్ వద్ద వందలాదిమంది అడ్డగించి రోడ్డుపై మృతదేహంతో ధర్నాకు దిగారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా పుడమి సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని, యాజమాన్యం దిగి రావాలని, నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని నిరసనకు దిగారు. అనంతరం క్రాస్ రోడ్‌లో షామియానా ఏర్పాటు చేసి ధర్నా తీవ్రతరం చేయడంతో మదనపల్లి రహదారి రెండు కిలోమీటర్ల దూరం వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హుటాహుటిన ఎస్సై లోకేష్ రెడ్డి తన సిబ్బందితో హాజరై ఆందోళనకారులకు ఎంత నచ్చ చెప్పినా జనాలు మా బిడ్డకు న్యాయం జరిగేంత వరకు ధర్నా విరమించేది లేదని తెగేసి చెప్పారు. విషయం తెలుసుకున్న తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయచంద్ర రెడ్డి హుటాహుటిన తంబళ్లపల్లెకు చేరుకుని నవీన్ మృతి పై తీవ్ర సంతాపం వ్యక్తం చేసి ఆ తల్లిదండ్రులు , కుటుంబ సభ్యులను ఓదార్చి నవీన్ మృతికి కారణమైన పుడమి యాజమాన్యంపై కఠినంగా వ్యవహరించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫోన్ ద్వారా మరియు ఎస్సై లోకేష్ రెడ్డి లకు సూచించారు. నవీన్ కుటుంబానికి న్యాయం జరగకపోతే ఇక్కడ కాదు మొలకలచెరువు హైవే రోడ్డుపై నేనే బైటాయించి ఆ కుటుంబానికి అండగా నిలబడతానని హెచ్చరించారు. నవీన్ కుటుంబానికి నేను పెద్దన్నయ్యగా నిలిచి అన్ని విధాల ఆదుకుంటానని దీంతోపాటు పార్టీపరంగా ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందించడానికి ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలో నా తెలుగుదేశం కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. నేటి కూటమి పాలనలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అందిస్తున్న ఘనత మా కూటమికే దక్కిందన్నారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు బేరి శ్రీనివాసులు, బి.ఎం.ఆర్, మాజీ ఎంపీపీ నాంది రెడ్డప్ప, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, కూటమి నాయకులు, వందలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

## అడవులను రక్షించాలి పర్యావరణాన్ని కాపాడాలి



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ అడవులను రక్షించి, పర్యావరణాన్ని కాపాడాలని సిద్దవటం రేంజర్ బి. కళావతి పిలుపు నిచ్చారు. మండలకేంద్రమైన సిద్దవటం శ్రీ సాయి ఉన్నత పాఠశాల విధ్యార్థులు ప్రపంచ అటవీ దినోత్సవం సదర్భంగా శుక్రవారం విద్యార్థులు సిద్దవటం రేంజ్ లోని సాబ్బావి బేస్ క్యాంపు అటవీ ప్రాంతంలో అడవుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రేంజర్ కళావతి మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడాలని పచ్చని చెట్లు పెంపకం వల్ల అధిక వర్షాలు పడతాయన్నారు. అడవుల పరిసర ప్రాంతాల్లో ఉన్న. ప్రజలు అడవుల్లో చెట్లు నరకండం గాని, నిప్పు పెట్టడం గాని, నేరమని తెలియజేశారు. అడవుల్లో సహజంగా లభించే ఆయుర్వేద మొక్కలు వైద్యానికి చాలా ఉపయోగ పడుతాయన్నారు. అలాంటి అడవులను కొల్లకొట్టరాదని ఆమె తెలిపారు. అంతే గాకుండా అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులు అంతరించి పోకుండా వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కావున అటవీ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను పడవేయవద్దని తెలిపారు. అడవుల ప్రాముఖ్యత, వన్య ప్రణుల కాపాడే విషయమై విద్యార్థులకు అవగాహన కల్పించామని రేంజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అడిషనల్ కమాండెంటు నాగేశ్వరప్ప, డిప్యూటీ రేంజర్ కె. ఓబులేస్, బీటు అధికారులు, ఉపాధ్యాయులు, అటవీ సిబ్బంది, ప్రొటక్షన్ వాచర్లు, తదితరులు పాల్గొన్నారు



# వెలుగు సంస్థలో డౌన్ సిండ్రోమ్ డే కార్యక్రమం







**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థలో శుక్రవారం డౌన్ సిండ్రోమ్ డే కార్యక్రమం చిన్నారుల నడుమ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ఈసి మెంబెర్ సుజాత, ప్రిన్సిపాల్ లీనా కుమారి,యోగ మాస్టర్ అనితలు హాజరయ్యారు. మొదటగా వెలుగు సిబ్బంది మరియు డౌన్ సిండ్రోమ్ గల చిన్నారి జ్యోతి కిరణ్ తల్లైన రాధమ్మ ఈ వైకల్యం యొక్క లక్షణాలను, రక్తపరీక్షలను, నిర్మూలనను, జాగ్రత్తలను చక్కగా వివరించారు .ఇందులో భాగంగా డౌన్ సిండ్రోమ్ గల చిన్నారులు ఎంతో చక్కగా సూర్య నమస్కారాలు చేసి అందరిని అబ్బురపరిచారు.వారి యోగ విన్యాసాలు చూసి అందరూ ఆనందించారు. తదుపరి యోగ మాస్టర్ అనిత మాట్లాడుతూ వెలుగు చిన్నారులకు యోగ నేర్పించడం తనకు ఎంతో తృప్తినిస్తుందని,ఇది తనకు ఒక గొప్ప అవకాశమని,ఈ అవకాశం ఇచ్చినవెలుగు సంస్థకుకృతజ్ఞతలుతెలి పారు.తరు వాత చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలు చేసి అందరిని అలరించారు.డౌన్ సిండ్రోమ్ గల చిన్నారులతో అందరూ కలసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.ఈ కార్యక్ర మంలో వెలుగు ప్రిన్సిపాల్ లీనాకుమారి,యోగమాస్టర్ అనిత,వార్డెన్ స్వీటీ, వెలుగు సిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పోలీసులకు సన్మానం

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలలో భాగంగా శుక్రవారం ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఏఎస్ఐ భాస్కర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, కానిస్టేబుల్ మహేంద్ర కుమార్, వెంకటేష్, సిరాజ్ లకు సిబ్బంది సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఐ లక్ష్మన్న, ఎస్సై నరసింహుడు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మీరు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో సిబ్బంది మనోహర్, రమణ, నరసింహులు, హరి, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు. ముదివేడు పోలీస్ స్టేషన్లో సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయిన సిబ్బందికి ఎస్సై దిలీప్ కుమార్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.



# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



### టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం మండలం కార్యకర్తలతో తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి కుటుంబ సాధికార సారథులు సమావేశం నిర్వహించారు. ములకలచెరువు మండల కార్యకర్తలతో నిర్వహించిన కుటుంబ సాధికార సారథులు సమావేశంలో దాసరిపల్లి జయచంద్ర రెడ్డి కె ఎస్ ఎస్ గురించి కార్యకర్తలకు వివరించారు. ప్రతి 60 ఓట్ల రేంజ్ ఒక కుటుంబ సాధికార సారథులు ఒక పురుషుడు ఒక మహిళ నియమించుకోవాలని ఆడవారు లేని చోట మాత్రమే మగవారికి అవకాశం కలుగుతుందని తెలియజేశారు. స్టేట్ కమిటీ పార్లమెంట్ కమిటీ నియోజకవర్గ కమిటీ మండల కమిటీ గ్రామ కమిటీలలో కానీ క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలో ఉండాలన్న కానీ కచ్చితంగా కే ఎస్ ఎస్ లో తప్పనిసరిగా ఉండాలని కె ఎస్ ఎస్ లో ఉన్న అభ్యర్థులు 60 ఓట్లకు సంబంధించిన వారి బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. సీరియల్ నెంబర్ వారధిగా ప్రతి 60 ఓట్లకు ఒక కుటుంబ సాధికార సారథులు ఉండాలని తెలియజేశారు కె ఎస్ ఎస్ ఓట్లు 60 కంటే తక్కువకు మార్చుకునే విసులుబాటు కూడా ఉందని కుటుంబ సాధికార సారథులుఆరేంజ్‌లో లేకపోయినా అదే బూతులో ఉండాలని కె ఎస్ ఎస్‌లో నియమింపబడే ప్రతి ఒక్కరికి మెంబర్షిప్ ఉండాలని వారికి కేటాయించినఓట్లకునిరంతరంఅందుబాటులోఉండాలని ప్రతి ఒక్కరికి ఏదైనా పదవికి అర్హత కేఎస్ఎస్లో తప్పక ఉండాలని తెలియజేశారు. ఈ సమావేశంలోతంబళ్లపల్లెనియోజకవర్గసమన్వయకర్తసీడ్‌మల్లికార్జున నాయుడు,నాయకులుత్యాగరాజు,ఎర్రగుడిసురేష్,కెవిరమణ,ఫజులు, భజ యంతిరామాంజులుకార్యకర్తలుమండలస్థాయినాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన,మెరుగైన వైద్యసేవలు అందించండి

### – ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంచాలి – వైద్యులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు






**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైద్యవృత్తిలో నిర్లక్ష్యం తగదని ఎమ్మెల్యే షాజహాన్ బాష తెలిపారు. ముదివేడులో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తీసుకొస్తే సకాలంలో వైద్యం అందించకుండా నిర్లక్ష్యం వహించడంతోనే మృతి చెందాడని ఆరోపిస్తూ శుక్రవారం కుటుంబ సభ్యులు,బంధువులు రోడ్డపై బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో ఓపీలలో డాక్టర్లు ఎవ్వరూ లేకపోవడంపైఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వైద్యులు,వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని చెప్పారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రాణాలుకాపాడేప్రత్యక్షదైవమేడాక్టర్ అన్నారు. అలాంటి పవిత్ర మైన,బాధ్యతా యుతమైనవృత్తిలోఉన్నవారు జీతం కోసంకాకుండా అంకితభావంతో పనిచేయా లన్నారు. వైద్య వృత్తిలో నిర్లక్ష్యం అంటే ఓ నిండు ప్రాణాన్ని బలిగొనడమేనన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వాస్పత్రిలోవైద్యులు,వైద్య సిబ్బంది చికిత్సలుఅందించడంలోనిర్లక్ష్యం వహిస్తు న్నారని ప్రజల నుండి ఎక్కువగా ఫిర్యాదులు రావడం బాధాకరమన్నారు. ఇలాంటివి పునరా వృతం కాకుండాచూసుకోవాలన్నారు. డాక్టర్ల కొరత గురించి,డాక్టర్లసమస్యలగురించితెలు సుకున్నారు. ఉన్నతాధికారులు,ఆరోగ్యశాఖా మంత్రితోమాట్లాడిసమస్యలులేకుండాచేస్తా మన్నారు. ప్రజలకుఇబ్బందికలిగించ కుండా సేవలందించాలని,మెరుగైనసేవలతోఆసు పత్రికి గుర్తింపుతీసుకురావాలనిమెడికల్ సూప రింటెండెంట్,ఆర్ఎంఒ,వైద్యులకు సూచించారు.

# జేఎన్టీయూఏలో ప్రారంభమైన 12వ ఇంటర్ కాలేజియేట్ గేమ్స్ మీట్



**కలికిరి మేజర్ న్యూస్:** జేఎన్‌టియుఏ 12వ ఇంటర్ కాలేజియేట్ గేమ్స్ మీట్ 2025 కలికిరి జెఎన్టియుఏ ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూఏ అనంతపురం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. కృష్ణయ్య, యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ టి. నారాయణ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల శారీరక మరియు మానసిక అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొని, విజయం సాధించాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు చేసిన ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావును, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ త్యాగరాజన్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రొఫెసర్ టి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఈ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ క్రీడలు మూడు రోజులు పాటు జరుగుతాయని, స్పోర్ట్స్ మీట్ కు రాష్ట్రవ్యాప్తంగా 29 కళాశాలల నుండి సుమారు 830 మందికి పైగా క్రీడాకారులు పాల్గొనడం జరుగుతుందన్నారు. వాలీబాల్, త్రో బాల్, ఖోఖో, హ్యాండ్ బాల్, షటిల్ బ్యాడ్మింటన్ మరియు టేబుల్ టెన్నిస్ వంటి 6 రకాల క్రీడా పోటీలు జరుగుతున్నాయన్నారు. వాలీబాల్ పోటీలకు 20 జట్లు, త్రో బాల్ పోటీలకు 17 జట్లు, ఖోఖో పోటీలకు 12 జట్లు, హ్యాండ్ బాల్ పోటీలకు 10 జట్లు, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు 8 జట్లు, టేబుల్ టెన్నిస్ పోటీలకు 8 జట్లు రావటం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీలు ఆదివారం వరకు జరుగుతాయన్నారు. వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను ఆదివారం జరిగే ముగింపు కార్యక్రమంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాలో 342 మందికి ఉద్యోగాలు

### ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 342 మందికి వివిధ కంపెనీలలోఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా జాబ్ మేళాకు మొత్తం 646 మంది అభ్యర్థులు హాజరు కాగా అందులో 342 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులందరూ చక్కగా తమ విధులు నిర్వహించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి జాబ్ మేళాలు మరిన్నినిర్వహించిజిల్లాలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకుచర్యలుచేపట్టడం జరుగుతుందని డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి తెలిపారు.







# అందరూ సోదర భావంతో మెలగండి

### డీఎస్పీ దర్బార్ కొండయ్య

**పెద్దతిప్పసముద్రం, మేజర్‌న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలంలో గంగజాతర జరగనున్న నేపథ్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మదనపల్లి డీఎస్పీ దర్బార్ కొండయ్య అద్వర్యంలో హిందూ ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మనమందరం కలిసి సోదర భావంతో శాంతియుత వాతా వరణంలో గంగజాతర నిర్వహించుకోవాల న్నారు. ఎటువంటి గొడవలు జరగకుండా జాతర కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాల న్నారు. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు తెలియజేయాల న్నారు. ఈ సమా వేశంలో ములకలచెరువు సిఐ లక్ష్మన్న, తహసీల్దార్ శ్రీరాములు నాయక్, ఎస్ ఐ హరి హర ప్రసాద్ హిందూ ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

